నవతెలంగాణ
ఆదిలాబాద్
మంగళవారం | డిసెంబర్ 31, 2024 | www.navatelangana.com

పీఎం కిసాన్ నిధులు రావడం లేదని ఫిర్యాదు

ఆదిలాబాద్‌టౌన్ : జైనథ్ మండలంలోని లక్ష్మీంపూర్ గ్రామానికి చెందిన దళిత రైతులు సోమవారం ప్రజావాణికి తరలివచ్చారు. 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు దళితబస్తీ కింద మూడెకరాల చొప్పున భూములను పంపిణీ చేసిందని, వాటిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద అందించే రూ.6వేల ఆర్థిక సాయం తమకు అందడం లేదని వాపోయారు. ఈ విషయమై కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వ్యవసాయాధికారులను ఎన్నిసార్లు సంప్రదించినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఆర్థిక సాయం అందించేలా చూడటంతో పాటు తమ భూములకు బోరు మోటార్లను కూడా అందిచి న్యాయం చేయాలని కోరారు.



టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎ.వెంకట్

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆదిమూలం వెంకట్ ఎన్నికయ్యారు. నల్లగొండలో మూడు రోజుల పాటు జరిగిన సంఘం రాష్ట్ర స్థాయి విద్యావైజ్ఞానిక మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఈయన రెండు పర్యాయాలు సంఘం జిల్లా అధ్యక్షుడిగా, నాలుగు సార్లు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. గత కొన్నేండ్లుగా రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఈయన తాజాగా జరిగిన మహాసభల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కీలకమైన పదవికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర బాధ్యులతో పాటు జిల్లా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



ఎండీఎం కార్మికులకు వేతనాలు పెంచాలి



నిర్మల్ : మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికుల 6నెలల పెండింగ్ వేతనాలు, 5 నెలల బిల్లు విడుదల చేయాలని కోరారు. కోడి గుడ్ల బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయని తెలిపారు. కేంద్రం చెల్లించే వేతనాల వాటా ఒకసారి, రాష్ట్ర వాటా ఒకసారి చెల్లింపులు చేయకుండా ఒకేసారి పూర్తి వేతనం చెల్లించేలా ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. ఒక్కో విద్యార్థికి కనీసం రూ.20 మెనూ చార్జీలు ఇవ్వాలని, కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని పేర్కొన్నారు. వయస్సుపైబడి రిటైర్డ్ అవుతున్న కార్మికులందరికీ రూ.3లక్షలు రిటైర్మెంట్ బెన్ఫిట్ ఇవ్వాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని తెలిపారు. పథకం ప్రైవేటీకరణ ప్రయత్నాలు ఆపాలన్నారు. గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రకటించిన రూ.10వేల వేతనం వెంటనే చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన నెలకు రూ.10వేల వేతనం పెంచుతూ జీవో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా అధ్యక్షులు భారతబాయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాధ, ఉపాధ్యక్షులు, లక్ష్మీ, సహాయ కార్యదర్శి విజయ, శంకరమ్మ, సత్తవ్వ, భాను, రాజమణి, మంగ, మండల సహాయ కార్యదర్శులు పద్మ, లింగవ్వ, మంజుల, దాంబాయి పాల్గొన్నారు.

తగ్గిన నేరాలు..ప్రమాదాలు



మంచిర్యాల : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2023తో పోలిస్తే ఈ ఏడాది నేరాలు, రోడ్డు ప్రమాదాల తీవ్రత స్వల్పంగా తగ్గింది. గతంతో పోలిస్తే సాధారణ నేరాల శాతం తగ్గింది. సైబర్ నేరాలు గతంతో పోలిస్తే తగ్గినప్పటికీ ఆగంతకులు దోచుకున్న సొమ్ము గణనీయంగా పెరిగింది. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులు పరిష్కారమవ్వడంలో గతంతో పోలిస్తే ఈ సంవత్సరం కాస్త వెనుకబడినప్పటికీ పోలీసుల ముందస్తు చర్యలతో కమిషనరేట్ పరిధిలో నేరాలు అదుపులో ఉన్నాయని పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. కమిషనరేట్ వార్షిక నేర నివేదికను సోమవారం కార్యాలయంలో ఆవిష్కరించారు. 505636 ఈ-చలాన్ కేసుల్లో రూ.12,23,99,450 జరిమానా విధించారు. కమిషనరేట్ పరిధిలో చాలా వరకు ప్రజలు సైబర్ క్రైమ్ భారినపడ్డారు. గతంతో పోలిస్తే సైబర్ క్రైమ్ రేట్ తగ్గినప్పటికీ ఆగంతకుల చేతిలో బాధితులు కోల్పోయిన సొమ్ము ఈ సంవత్సరకాలంలో దాదాపు పెరిగింది. 281 సైబర్ క్రైమ్ కేసులు నమోదు కాగా రూ.5,02,06,967 సొమ్ము బాధితులు పోగొట్టుకున్నారు. కమిషనరేట్ పరిధిలో 12779 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా 5469 మందికి జరిమానా విధించారు. సంవత్సర కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 263 మంది మరణించగా, 810 మంది గాయాలపాలయ్యారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్న 12మందిపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుండి రూ.46,04,400 విలువ గల 161.15కిలోల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని అంతం చేసేందుకు స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించారు. 89 గంజాయి కేసులు నమోదు కాగా 239 మందిని అరెస్ట్ చేశారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

సిరికొండ : ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై శివరాం తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని చిమ్మన్‌గుడి గ్రామానికి చెందిన రాథోడ్ ఈశ్వర్(43) పొలంలో ఎడ్లకు నీళ్ల తాగించడానికి బావి వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోయాడు. ఈత రాకపోవడంతో ఊపిరాడక ప్రాణాలు వదిలాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. మృతుడికి భార్య, కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదిలాబాదులోని రిమ్స్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పశువుల కొట్టం దగ్ధం

ఖానాపూర్‌టౌన్ : మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో సోమవారం తెల్లవారుజామున రాచమల్ల భాస్కర్‌కు చెందిన పశువుల కొట్టం అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. అందులో నిల్వ ఉంచిన వరిగడ్డి కాలి బూడిదైంది. ఈ సంఘటనలో రూ.లక్షా80వేల వరకు నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు. ప్రమాదానికి కారణం ఏంటనేది అంతుబట్టకుండా ఉందని వివరించాడు.

ప్రమాద నివారణ చర్యలు

నస్పూర్: శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం సమీపంలో జాతీయ రహదారిపై గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఈ ప్రమాదాల నివారణ కోసం శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో ప్రమాదాలు జరుగకుండా సోమవారం చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్లపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రమాదాలు జరగకుండా గుంతలను పూడ్చడం జరిగిందన్నారు. అలాగే రహదారిపై రేడియంతో సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాస్, బాలు పాల్గొన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన ఖానాపూర్ ఏజీపీ

ఖానాపూర్‌టౌన్ : ఖానాపూర్ కోర్టు ఏజీపీగా నూతనంగా నియమితులైన అసిఫ్ అలీ సోమవారం జిల్లా జడ్జి ఎ.కరుణకుమార్‌ను, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అజయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు జీపీ శుభకరణ్, ఏజిపి రాజ్‌కుండే, సీనియర్ న్యాయవాదులు శ్యాంసుందర్‌రెడ్డి, అశోక్, రమణగౌడ్, ఖాజా, రమణరావు పాల్గొన్నారు.



సంక్షేమం ఉంది..అభివృద్ధి ఏదీ..?

- గ్యాస్ సబ్సిడీ..ఉచిత విద్యుత్తుతో ప్రయోజనం
- నిధులు రాక పట్టాలెక్కని అభివృద్ధి పనులు
- ఈ ఏడాది ఐటీడీఏలో కనిపించని పురోగతి
- గిరిజనుల జీవన స్థితిగతుల్లో మార్పు శూన్యం

2024 నవతెలంగాణ అభివృద్ధి, సంక్షేమం రౌండప్

గతేడాది చివరలో ప్రభుత్వ మార్పు జరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ఎన్నికల్లో హామీనిచ్చిన మాదిరిగా ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టింది.ఇందులో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలను అమలు చేస్తుండగా.. మిగితా వాటిని సైతం అమలు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.500గ్యాస్ సబ్సిడీ వంటి సౌకర్యాలు ప్రజలకు చేరుతుండగా.. రూ.2లక్షలకు పైగా రుణమాఫీ జరగకపోవడం.. రైతుభరోసా దరిచేరకపోవడంతో రైతుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. మరోపక్క ఈ ఏడాది ఉమ్మడి జిల్లాకు కొత్తగా ఎలాంటి పరిశ్రమలు రాకపోవడం.. అభివృద్ధి పనులు మాత్రం ఇంకా పట్టాలెక్కలేదు. మరోపక్క గిరిజనుల సంక్షేమాన్ని కాంక్షించే ఐటీడీఏ పరిస్థితిలో ఎలాంటి మార్పులు కనిపించడం లేదు. ప్రభుత్వం మారినా..ఐటీడీఏ పరిస్థితి మాత్రం మారలేదు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ ఏడాదిలో ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రావడంతో ప్రజలంతా ఆ పార్టీ హామీనిచ్చిన ఆరు గ్యారెంటీలపై పూర్తి నమ్మకం పెట్టుకున్నారు. అనుకున్నట్లుగానే ప్రభుత్వం తొలిగా ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో రీజియన్ పరిధిలో ఈ ఏడాదిలో 6లక్షల మంది ప్రయాణం చేశారు. ఇక రూ.500గ్యాస్ సబ్సిడీతో ఆదిలాబాద్ జిల్లాలో అర్హులైన 33వేల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుండగా.. 200యూనిట్ల ఉచిత విద్యుత్తు సౌకర్యంతో 92వేల మందికి జీరో బిల్లువస్తోంది. ఇక తాజాగా ఇందిరమ్మ ఇండ్ల అర్హుల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. ఇందులో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా తొలి విడతలో 35వేల మందికి లబ్ధి చేకూరనుంది. ఇక ప్రభుత్వం మూడు విడతల్లో రుణమాఫీ చేపట్టగా.. ఆదిలాబాద్ జిల్లాలో 55వేల మంది రైతులకు గాను రూ.600కోట్లు మాఫీ జరిగింది. రూ.2లక్షలకు పైగా ఉన్న రైతులకు మాఫీ కాకపోవడంతో వారంతా నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క ఈ ఏడాదిలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1165 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టడం ద్వారా ఆయా వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. మరోపక్క పింఛన్ల పెంపు, మహాలక్ష్మీ పథకం కింద రూ.2500చొప్పున అందజేయడం, రైతుభరోసా వంటి పథకాల కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.


విద్యార్థినులతో కలిసి ఆదిలాబాద్ కలెక్టర్ భోజనం(ఫైల్)

కనిపించని అభివృద్ధి పనులు..!

ఈ ఏడాది కొలువుదీరిన కొత్త ప్రభుత్వం సంక్షేమ పథకాలకే అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపిస్తోంది. ఆరుగ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుండగా.. ఉమ్మడి జిల్లాలో దీర్ఘకాలంగా వేధిస్తున్న సమస్యలపై మాత్రం దృష్టిసారించడం లేదు. కొత్త పరిశ్రమలు రాకపోగా.. ఇప్పటికే మూలనపడిన సీసీఐ వంటి పరిశ్రమపైనా దృష్టిసారించలేదు. ఈ ఏడాదిలోనే ఇంద్రవెల్లికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, బజార్‌హత్నూర్ మండలం పిప్రికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు. ఏజెన్సీలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు రూ.60కోట్లు మంజూరు చేయగా.. పిప్రి, సదర్‌మాట్, చనాక- కోర్ట బ్యారేజీల కోసం సైతం నిధులు మంజూరు చేసింది. వీటితో పాటు సీఆర్ఆర్ నిధులు సైతం కేటాయించినా కాగితాలకే పరిమితమయ్యాయి. నిధులు విడుదల కాకపోవడంతో పనులు ప్రారంభం కాలేకపోయాయి. నియోజకవర్గానికి రూ.10కోట్ల చొప్పున విడుదలైన ఎస్‌డీఎఫ్ నిధులతో చేపడుతున్న పనులు మాత్రం ప్రారంభమయ్యాయి. మరోపక్క ఇప్పటికీ అనేక గ్రామాలకు రోడ్లు, కల్వర్టులు, వంతెనలు లేక ప్రజలు ప్రయాణ కష్టాలను ఎదుర్కొంటున్నారు.గ్రామాల్లోనూ నిధులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటితో పాటు ఇతరాత్ర మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది.

ఐటీడీఏలో కనిపించని పురోగతి..!

ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల అభ్యున్నతి కోసం ఉన్న సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) పురోగతిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. గత ప్రభుత్వం ఐటీడీఏను పట్టించుకోకపోవడంతో ఆదివాసీ గిరిజనుల సమస్యలు యథావిధిగానే ఉంటున్నాయి. తాజాగా ప్రభుత్వం ఐటీడీఏకు ప్రత్యేక నిధులు కేటాయించి పరిపుష్టం చేస్తామని హామీనిచ్చింది. పలు రోడ్ల కోసం నిధులు మంజూరుచేసినా విడుదల కావడం లేదు. మరోపక్క ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఐటీడీఏ పాలక మండలి సమావేశాలు జరగాల్సి ఉన్నా.. గత ఏడాదిన్నర కాలం నుంచి పత్తా లేకుండా పోయాయి. ఫలితంగా గిరిజనులకు విద్య ఉద్యోగ, ఉపాధి, సంక్షేమం, అభివృద్ధిపై సమగ్ర చర్చ జరగడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గిరిజనుల కోసం ఉపాధి కోసం అందించే ట్రైకార్ రుణాలు సైతం ఆగిపోయాయి. ఇంద్రవెల్లి అమరుల స్థూపం వద్ద మాత్రం స్మృతివనం పనులు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులను సైతం ప్రారంభిస్తేనే ఉమ్మడి జిల్లా ప్రజలకు మేలు జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.


బస్టాండ్‌లో మహిళా ప్రయాణికులు

అమిత్ షా రాజీనామా చేయాలి

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ దేశ రాజ్యాంగానికి, ప్రజలకు ప్రమాదం ఏర్పడిందన్నారు. రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్‌పై అమిత్ షా అనుచిత వాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్ షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్‌ను కించపరచడం హోదాకు తగదన్నారు. ఇది దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీయటమే అవుతుందన్నారు. ఇప్పటికైనా అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి నంది రామయ్య, జె.రాము, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూతన్‌కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి విలాస్, ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి పీటర్, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, రాంలక్ష్మణ్, బక్కన్న, మహేందర్, గంగన్న, లక్ష్మి, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు హరిత, ఎస్.రాజేష్, వెంకటేష్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు నర్సయ్య, ఎంసీపీఐ నాయకులు సురేందర్ పాల్గొన్నారు.





మంచిర్యాల : వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దహనం చేశారు. అనంతరం ప్ల కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్‌లో అమిత్ షా అంబేద్కర్‌పై తప్పుడు కూతలు కూశాడని మండిపడ్డారు. రాజ్యాంగం ద్వారా అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్ షా అంబేద్కర్‌ను కించపరిచి అగౌరవపరిచే వ్యాఖ్యలు చేయడం అహంకారానికి నిదర్శనమన్నారు. పీఎం మోడీ స్పందించి అమిత్ షాను తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి, సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి లాల్‌కుమార్, వామపక్ష నాయకులు ప్రకాష్, దుంపల రంజిత్, బ్రహ్మయ్య, శ్రీకాంత్, అభినవ్, మోహన్, మంగ, అరుణ పాల్గొన్నారు.

ఉద్యోగుల పట్ల సీఎం మొండి వైఖరి సరికాదు

ఆదిలాబాద్‌టౌన్ : సమగ్ర శిక్ష ఉద్యోగులు 21 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి మొండివైఖరి ప్రదర్శించడం సరికాదని ఎంపీ గోడం నగేష్ విమర్శించారు. కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులను నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హామీ ఇచ్చి అదే ధోరణి ప్రదర్శించడం సరికాదన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే కేంద్రం తప్పకుండా స్పందిస్తుందన్నారు. ఒకటి రెండు రోజుల్లో ఉద్యోగుల సమస్యలపై కేంద్ర విద్యా శాఖ మంత్రికి మెయిల్ చేస్తానన్నారు.. తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. దీక్ష శిబిరం నుంచి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శికి ఫోన్‌లో ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ఆరా తీశారు. ఉద్యోగుల సమస్యపై చర్చ జరుగుతుందని ఆయన సమాధానం ఇచ్చారు. ఆయన వెంట బీజేపీ నాయకులు రాజు, నారాయణ, రమణయ్య, సదానందం, సతీష్‌రెడ్డి, గంగాధర్ ఉన్నారు.

కండ్లకు గంతలతో నిరసన

శాంతియుతంగా పోరాటం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు రోజుకో విధంగా నిరసన తెలుపుతున్నారు. సోమవారం కలెక్టరేట్ నుంచి ఎన్టీఆర్ చౌక్ వరకు ప్లకార్డులు పట్టుకొని కండ్లకు గంతలు కట్టుకొని ర్యాలీ చేపట్టారు. 21 రోజులు గడుస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించకపోవడం బాధాకరమన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మదనం గంగాధర్ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఆర్థిక సాయం అందజేశారు.


ఆదిలాబాద్‌లో మాట్లాడుతున్న ఎంపీ నగేష్

నిర్మల్‌టౌన్ : సమగ్ర శిక్ష ఉద్యోగ, ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి 21వ రోజుకు చేరుకుంది. నిరసనలో భాగంగా యజ్ఞం నిర్వహించి నిరసన తెలిపారు. ఉద్యోగులలో స్వప్న- రాము జంట సతీ సమేతంగా విజయ సంకల్ప హోమాన్ని నిర్వహించారు. వేద పండితులు ప్రశాంత్ శర్మ సమక్షంలో యజ్ఞం చేసి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఉపాధ్యాయుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.


ఆసిఫాబాద్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి కృష్ణారావు

ఆసిఫాబాద్ : సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కెజిబివి ఉపాధ్యాయినుల సమస్యలు పరిష్కరించాలని ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి సిపియస్. కృష్ణారావు ప్రభుత్వాన్ని కోరారు. 21 రోజులుగా కలెక్టరేట్ ఎదుట చేస్తున్న నిరసన దీక్షకు సోమవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా వీరి సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంఘటితంగా ఉండి సమస్యలు పరిష్కరించుకుందామన్నారు. 21వ రోజు దీక్షలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు శృతిక, ప్రధాన కార్యదర్శి తుకారాం, ఉపాధ్యక్షులు నాగసుధ, రమణ, జిల్లా కోశాధికారి బోయిని నగేష్, మీడియా ప్రతినిధి గేడేకార్ సంతోష్, అధికార ప్రతినిధి పవన్ కుమార్, కార్యదర్శి దుర్గం సందీప్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు నలంద, అరుణ, మీనా, కవిత పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి : కేఏ పాల్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి అని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఏ పాల్ అన్నారు. సోమవారం జిల్లాలో ఆయన పర్యటించారు. పట్టణంలోని ఓ ప్రయివేటు హాల్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేయడానికి తాను ఇక్కడికొచ్చానని పేర్కొన్నారు. బంగారు తెలంగాణ పేరిట ప్రజలను గత కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. తెలంగాణ సర్పంచ్‌లకు ఆపన్న హస్తం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదిలాబాద్ 34 ఏళ్ల కింద ఎలా ఉందో ఇప్పుడు అలాగే వెనుకబడి ఉందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీని గెలిపించాలని కోరారు. గెలిచిన వంద రోజుల్లో గ్రామాల్లో ఉచిత విద్య, వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఆదిలాబాద్ వెనుకబడిన జిల్లా అన్నారు. ట్రైబల్స్ ఎక్కువ ఉన్న ఏరియా ఇది అని పేర్కొన్నారు. అందరూ ఆదిలాబాద్‌ను చులకనగా చూస్తారని తెలిపారు. అభివృద్ధికి నోచుకోలేని జిల్లాను అభివృద్ధి చేయడమే తన మొదటి ప్రాధాన్యత అన్నారు. 75 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి తాను చేసి చూపిస్తనని అన్నారు. మోడీ రోజుకో షూట్ మారుస్తాడని, దేశాన్ని సర్వనాశనం చేశాడని విమర్శించారు. ఎంపిటిసిలు, జెడ్పిటిసీలు, సర్పంచ్‌లుగా పార్టీ నుండి గెలిపించుకోవాలని తెలిపారు. పార్టీ మెంబర్‌షిప్ రూ.10 ఉందని అందరూ సభ్యత్వం తీసుకోవాలన్నారు. దేశం వడ్డీ కట్టలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. సర్పంచ్‌లకు రూ.10వేల జీతం ఇవ్వలేదన్నారు. ఫామౌజ్‌లకు కోట్లు వెచ్చించాన్నారు. ఎన్నికల్లో గెలిచిన ప్రతి గ్రామంలో సంపూర్ణ అభివృద్ధిని చేసి చూపిస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. కులాన్ని వాడుకొని కొందరు రాజకీయలు చేస్తున్నారని ఆరోపించారు. త్వరలో సర్పంచ్‌లతో సమావేశం ఏర్పాటు చేయాలని, ఆ సమావేశానికి తాను వస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

ఎంవీటీసీని సందర్శించిన ఏఐటీయూసీ నాయకులు



నస్పూర్ : శ్రీరాంపూర్ ఏరియాలోని ఎంవీటీసీని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ సెక్రటరీ ఎస్కే బాజీ సైదా, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోతుకూరి కొమురయ్య సోమవారం సందర్శించారు. ఇటీవల నూతన బదిలీ వర్కర్‌గా వచ్చిన కార్మికులను కలిసి రానున్న కాలంలో సింగరేణి భవిష్యత్తు యువత చేతిలోనే ఆధారపడి ఉందని, ప్రతి ఒక్క కార్మికుడు ఎట్టి పరిస్థితుల్లో కూడా గైర్హాజరు కాకూడదని తెలిపారు. అదేవిధంగా నూతనంగా వచ్చిన ఇంటర్నల్ ఎలక్ట్రీషన్, ఫిట్టర్ కార్మికులకు ప్రాక్టికల్ వర్క్ కోసం కొత్త పేనల్స్, వర్క్ షాప్ కూడా రొటేటర్ విధానంలో అండర్ గ్రౌండ్, ఓపెన్ కాస్ట్, సిఎస్‌పి మొదలైన అన్ని విభాగాల్లో ఉన్న ఎలక్ట్రికల్, మెకానికల్ పూర్తి నైపుణ్యం కల్పించేలా యాజమాన్యానికి తెలియజేసి టెక్నీషియన్లకు అన్నివేళలా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఎలక్ట్రీషన్, ఫిట్టర్‌తో కాకుండా కరెస్పాండెన్సీ విధానంలో ఉన్నత చదువులు చదివి ఫోర్‌మెన్ ఇంజనీరింగ్ మొదలైన విభాగాలు కూడా వినియోగించుకోవాలని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
మంగళవారం | డిసెంబర్ 31, 2024 | www.navatelangana.com

శిఖం భూములను కాపాడండి

నవతెలంగాణ-లోకేశ్వరం



మండలంలోని బామ్ని(కె) గ్రామంలోని శిఖం, గ్రామ కంఠం భూములను కొందరు రైతులు ఆక్రమించుకొని వారి అవసరాలకు వినియోగించుకుంటున్నారని వారి నుంచి భూములను రక్షించాలని తహసీల్దార్ ఆర్కా మోతీరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మోతీరాం మాట్లాడుతూ శిఖం సమస్యను ఇరిగేషన్ ఏఈకి సమాచారం ఇస్తామని, వారితో పాటు సర్వేయర్, ఆరతో సర్వే చేయించి, త్వరలో సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన అధికారులు

నవతెలంగాణ-లోకేశ్వరం



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సోమవారం ఎంఈఓ చంద్రకాంత్, ఎంపీడీఓ వెంకట రమేష్, తహసీల్దార్ మోతీరాం సందర్శించారు. ఈ క్రమంలో విద్యార్థుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమ్మె కారణంగా విద్యార్థుల యోగ క్షేమాలు చూసుకుంటున్నామని వెల్లడించారు. పాఠశాలలో ప్రస్తుతం ముగ్గురు ఉపాధ్యాయురాళ్లను నియమించామని ఎంఈఓ చంద్రకాంత్ తెలిపారు.

సీఆర్టీలకు మాజీ మంత్రి జోగు రామన్న మద్దతు



నవతెలంగాణ-ఉట్నూర్

ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్టీల సమస్యలు పరిష్కరించాలని, మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారంగా నెల రోజుల లోపలనే ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. ఇప్పటికైన వారి న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కారించాలని కోరారు. గతంలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి వచ్చిన వెంటనే సీఆర్టీలను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్, మాజీ ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్, సలీమోద్దీన్, కేంద్రే రమేష్, ఆత్రం వెంకటేష్, మహేందర్, బాబా శ్యామ్ టైగర్, సొనేరావు, సత్తన్న, దినేష్, శ్రీకాంత్, నేతావత్ రాందాస్, సాజిద్, పొన్నం సాయి కుమార్, సయ్యద్ ఖాసీం పాల్గొన్నారు.

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

- వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



కేంద్రంలో బీజేపీకి మద్దతు తెలుపుతున్న చంద్రబాబు, నితీష్‌కుమార్ లౌకిక వాదులైతే, కేంద్రప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవాలని వామపక్షాల నాయకులు దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం వామపక్షాల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో నిరసన తెలిపారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌ను నిండు పార్లమెంట్‌లో అవహేళన చేస్తూ, అమిత్‌షా మాట్లాడారన్నారు. ఆయన మాటలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బలపర్చిడం సరైంది కాదన్నారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రజాస్వామ్యాన్ని కాపాడిన అంబేద్కర్‌ను అవహేళన పరిచిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా మార్చడంతో పాటు రాజ్యాంగాన్ని తొలగించడానికి కుట్రలు చేస్తున్నారని అందులో భాగమే అమిత్‌షా వ్యాఖ్యలని అన్నారు. భారత రాజ్యాంగాన్ని అంగీకరించని ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగమే అమిత్‌షా ఈ వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మాన్ని తీసుకురావాలన్న ప్రయత్నంలో భాగంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనేక సార్లు రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను వీరు అవహేళన చేశారన్నారు. బ్రాహ్మణ వాద అగ్రవర్ణ ఆధిపత్య భావజాలాన్ని దేశంపై రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నదన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని బలపరిచే రాజ్యాంగం లౌకిక రాజ్యాంగం అంటే బీజేపీకి గిట్టదన్నారు. భారత రాజ్యాంగ రక్షకులు, ప్రజాస్వామిక వాదులు అమిత్‌షాను తొలగించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్, మాస్‌లైన్ జిల్లా నాయకులు జగన్ సింగ్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వెంకట్ నారాయణ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు లంక రాఘవులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఆర్.మంజుల, ఆర్.సురేందర్, ఎం.గంగన్న, లంక జమున, ఎన్.స్వామి, సీపీఐ జిల్లా నాయకులు కృష్ణ స్వామి, చిల్క దేవిదాస్, చంద్రమౌళి, మెస్రం భాస్కర్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు సురేష్, సాయి, నాయకులు గణేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడం అభినందనీయం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మారుమూల ఆదిలాబాద్ నుంచి 500 మంది విద్యార్థులు సీఎం కప్ రాష్ట్రస్థాయి క్రీడాల్లో పాల్గొనడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు బయలుదేరుతున్న క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ప్రత్యేకంగా హన్మకొండ, హైదరాబాద్, వరంగల్, ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు బయలుదేరి క్రీడాకారుల కోసం మూడు బస్సులను ఏర్పాటు చేయగా క్యాంప్ కార్యాలయం నుంచి వాటిని ప్రారంభించారు. క్రీడాకారులతో మాట్లాడి రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ సీఎం కప్ క్రీడ పోటీల్లో జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో వివిధ ఆటల్లో పాల్గొనేందుకు 500 మంది బయలుదేరినట్టు తెలిపారు. సోమవారం 150 మంది క్రీడాకారులు వెళ్లగా, కొన్ని రోజుల కింద 250 మంది బయలుదేరినట్టు తెలిపారు. దశల వారీగా ఆయా క్రీడ అంశాల్లో జిల్లా నుంచి 500 మంది పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. నిత్యం సాధన చేస్తు గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రావడం అభినందనీయమన్నారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో కూడా రాణించి జిల్లాకు పతకాలను తీసుకురావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, గిరిజన క్రీడాలాభివృద్ధి అధికారి పార్థసారథి, రాజేష్, కోచ్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి భర్తీ చేయాలి



నవతెలంగాణ-కుభీర్

కుభీర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవిని దళితులకు కేటాయించాలని సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదుట దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మండల నాయకుడు బోయిడి విఠల్ మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా తను సేవలు అందించినట్టు పేర్కొన్నారు. ఇప్పుడు రిజర్వేషన్ ప్రకారం దళితులకు వచ్చినందుకు ఈ ప్రభుత్వాలు చైర్మెన్‌ను ప్రకటించకపోవడం సిగ్గుచేటని అన్నారు. అదే విధంగా బీజేపీ మండలాధ్యక్షుడు ఏశాల దత్తాత్రి మాట్లాడుతూ దళితులకు న్యాయపరంగా రావాల్సినటువంటి మార్కెట్ కమిటీ చైర్మెన్‌ను అడ్డుకోవడం స్థానిక నాయకులకు సిగ్గుచేటని మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవిని వెంటనే ప్రకటించక పోతే బీజేపీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుప్టి, వర్ని మాజీ సర్పంచ్ గాడేకర్ రమేష్, కుభీర్ మాజీ సర్పంచ్ బాబు, మాజీ ఎంపీటీసీ కానోబా, బోయిడి విఠల్, గులాబ్ నాయక్, నగేష్, సాయబ్ రావు, సాప పండరి, వివిధ పార్టీ నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీబంధును అమలు చేయాలి

- అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లంక రాఘవులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేల ఆర్థిక సాయాన్ని తక్షణమే అమలు చేయాలని, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లంకా రాఘవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లంకా రాఘవులు మాట్లాడుతూ కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కార్మికుల ఆదుకునేందుకు వ్యవసాయ బంధు కింద ఏటా రూ.12 వేలు అందిస్తామని హామీ ఇచ్చి, ఏడాది గడుస్తున్న ఇప్పటి వరకు అమలు చేయక పోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఉప ముఖ్యమంత్రి డిసెంబర్ 28 నుంచి కూలీల ఖాతాలో వేస్తామని చెప్పిన ఆచరణలో రాలేదని, తక్షణమే కూలీల ఖాతాలో నగదు జమ చేయాలనీ డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల అమలుకై దరఖాస్తు ఇచ్చి 6 నెలల తరబడి ప్రజలు వేచి చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు రేషన్ కార్డులు, ఇండ్లు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం చేయడం లేదని, ప్రజా ప్రభుత్వమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు నెల్ల స్వామి, నాయకులు ఆశన్న, పోచక్క, మరప కిష్టు, రాము, గంగారాం పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన డీఈఓ రామారావు



నవతెలంగాణ-కుభీర్

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సోమవారం డీఈఓ రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో విధులు నిర్వహించే సమగ్ర శిక్షణ అధ్యాపకులు ఇటీవల కొన్ని రోజుల నుంచి చేపడుతున్న సమ్మె వల్ల తరగతులు నిర్వహించడం లేదని అన్నారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. దీనికి సంబంధించిన ఉపాధ్యాయులను వేరే పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను తాత్కాలికంగా నియమించామని తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అదే విధంగా విద్యార్థినులకు రాత్రి సమయంలో వారికి ఎలాంటి సమస్యలు రాకుండా ప్రతి రోజు ఒక్కరిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం డీఈఓ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించి, పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అదే విధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన, నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించేలా చూస్తామని అన్నారు. ఆయన వెంట ఎంఈఓ విజయ్ కుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఉట్నూర్

2025 నూతన సంవత్సరం నవతెలంగాణ క్యాలెండర్‌ను ఐటీడీఏ పీఓ కుష్బు గుప్తా సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడారు. నవతెలంగాణ మేనేజర్, రిపోర్టర్, కార్యాలయ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యల వైపు కలం తిప్పుతూ పరిష్కారం చేసే దిశగా మందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ రిపోర్టర్ జాదవ్ వసంతరావు, లైవ్ జిల్లా ఇన్‌చార్జి బానోత్ రవీందర్ ఉన్నారు. అదేవిదంగా ఐటీడీఏ ఏపీఓ, ఇన్‌చార్జి డీడీ జాదవ్ వసంతరావు, ఐటీడీఏ ఏఓ దామోదర్, ఈఈ నిరంజన్, పీవీటీజీ ఏపీఓ మెస్రం మనోహర్, ఏటీడీఓ క్రాంతి కుమార్ చేతుల మీదుగా సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నవతెలంగాణ మేనేజర్, రిపోర్టర్, కార్యాలయ సిబ్బందికి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ ప్రజల పక్షాన నిలిచి పని చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా మందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ రిపోర్టర్ జాదవ్ వసంతరావు, లైవ్ జిల్లా ఇన్‌చార్జి బానోత్ రవీందర్, డీఈ సతీష్, జెఈ ఇందల్, పృథ్వీరావు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

- మార్కెట్ కమిటీ చైర్మెన్ అబ్దుల్ హాది



నవతెలంగాణ-సారంగాపూర్

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని మార్కెట్ కమిటీ చైర్మెన్ అబ్దుల్ హది అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారని అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, విలాస్‌రావు, నవీన్‌రెడ్డి, పోతారెడ్డి, ముత్యంరెడ్డి, సత్యపాల్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, మారుతి, మధుకర్, నర్సారెడ్డి, చిన్నయ్య, బోజాగౌడ్, రమేష్, సత్యం, సూర్యం, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

జంగుబాయి ఉత్సవాలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ఆదివాసుల ఆరాధ్య దైవం రాయితాడ్ జంగుబాయి ఉత్సవాలను విజయవంతం చేయాలని, రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం హైదరాబాద్ ప్రజా భవన్‌లో జంగుబాయి దేవస్థానం నిర్వహణ కమిటీ సభ్యులు, ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ పుష్యమాసాన్ని పురస్కరించుకొని ఆదివాసులు ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో పవిత్రతో రాయితాడ్ జంగుబాయిని ప్రతి ఏడాది దర్శించుకుంటారని తెలిపారు. జనవరి 2న కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కోటపరందోలి గ్రామంలో జంగుబాయి ఉత్సవాలు ప్రారంభమవుతాయని, ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జంగుబాయి దేవస్థానం చైర్మెన్ శ్యాంరావు, గౌరవాధ్యక్షుడు కొడప జాకు, సలహాదారులు మరప బాజీరావ్, సమన్వయకర్తలు తుమ్రం ప్రభ, వెట్టి భూమేష్, దొడంద మాజీ సర్పంచ్ తుమ్రం నాగు, రామారావ్ కటోడ, తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు కొడప నగేష్, పుర్క బాపురావ్, మల్కు పటేల్, ఆదివాసీ పెద్దలు, ఆదివాసీ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వివేకానంద పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు స్వామి వివేకానంద స్వామి పుస్తకాలను సామాజిక సేవకుడు, విద్య ఉద్యోగ మార్గదర్శకుడు కౌటిక శ్రీనివాస్ అందజేశారు. విద్యార్థులు స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకొని ఆత్మవిశ్వాసంతో చదువుకోని జీవితంలో విజయం సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : టీయూటీఎఫ్

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ మనుకుమార్ చేతుల మీదుగా సోమవారం టీయూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన జీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐ, సంపాదిత సెలవులు, మెడికల్ బిల్లులు, రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని బిల్లులు గత రెండు సంవత్సరాలుగా మంజూరు కాకపోవడంతో, పెండ్లిలు ఇండ్ల నిర్మాణాలకు అప్పులు చేయాల్సి వస్తుందని, ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని రకాల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, మండలాధ్యక్షులు మెస్రం రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి రాథోడ్ బలిరామ్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఆర్‌డి భాస్కర్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

డిసెంబర్ 31 వేడుకలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-లోకేశ్వరం



డిసెంబర్ 31 వేడుకలు మండల ప్రజలు, శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఎస్సై అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31వ తేది రాత్రి 7 గంటల నుంచి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి, బైయిండోవర్ చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా ట్రిపుల్ రైడింగ్ చేసిన, ర్యాష్‌గా బండి నడిపిన, కేకలు పెడుతూ బైక్‌లపై వెళ్లిన అటువంటి వ్యక్తులను గుర్తించి, వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని వెల్లడించారు.

సీఎంను కలిసిన కంది శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సీఎం రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి సీతక్కతో కలిసి ఆదిలాబాద్‌కు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఆదిలాబాద్‌కు సంబంధించిన అభివృద్ధి పనులు, భవిష్యత్ రాజకీయ కార్యాచరణపైనా చర్చించారు.



యూత్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్‌కు సన్మానం



నవతెలంగాణ-సారంగాపూర్

మండల యూత్ ఉపాధ్యక్షులుగా పోటీలో నిలబడి విజయం సాధించిన మక్నూర్ సుమన్‌ను సోమవారం మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మెన్ అబ్దుల్ హదితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ప్రతిష్టను పెంచేలా పనిచేసి మండల ప్రజల మన్నలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి విలాస్‌రావ్, కాంగ్రెస్ జిల్లా రైతు వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పోతారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రొడ్డ మారుతి, నర్సారెడ్డి, మధుకర్, రవీంద్రనాథ్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, హైమద్, కొత్తకాపుపోతారెడ్డి, నాగరావు, శ్రీనివాస్, రమేష్, సత్యం, రాజారెడ్డి, లక్ష్మణ్, సంతోష్, విఠల్‌రావు, భోజన్న, గంగన్న, పోతన్న చిన్నయ్యలు పాల్గొన్నారు.

కదిలిలో భక్తుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

దిలావర్‌పూర్ మండలంలోని కదిలి గ్రామంలో కొలువైన ప్రాచీన పుణ్యక్షేత్రం శ్రీ మాతా అన్నపూర్ణ పాపహరేశ్వర ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నందిముఖ జల గుండంలో భక్తులు ప్రత్యేక స్నానాలు ఆచరించి, పాపేశ్వరున్ని పూజించారు. మార్గశిర అమావాస్య కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

తల్లిదండ్రులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన శిక్షలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్



కన్న తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యం వహించి, బాగోగులు, అలనా పాలనా చూచుకోని వారి పట్ల కఠిన శిక్షలున్నాయని, అలాంటి సమస్యలు ఎదురైనప్పుడు ఆర్డీఓ, డీఎస్పీని ఆశ్రయించాలని సీనియర్ సిటిజన్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమవేశంలో ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ల చట్టం 2007, 2011లో అనేక పోషణ, రక్షణ చట్టాలను చేసిందని వాటిని ప్రతి ఒక్కరు ఉపయోగించు కోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు యు.నారాయణ, కలికోట రమణయ్య, కోటేశ్వర రావు, ఆకుల నాగేశ్వర్ రావు, ఏఆర్ఎస్ మూర్తి, సుదర్శన్, రాంబాబు, మసూద్ అహమ్మద్ పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు తెలిపారు. జనవరిలో నెలరోజుల పాటు నిర్వహించనున్న ఆపరేషన్ స్మైల్ 11పై డీఐజీ రేమ రాజేశ్వరి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో బాల కార్మికుల నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో అన్ని విభాగాల అధికారులను భాగస్వాములను చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, డీసీఆర్‌బీ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్, అధికారులు పాల్గొన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ జిల్లా కేంద్రంలో వామపక్ష సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ నామస్మరణే ఈ దేశ ప్రజలకు రక్ష అన్నారు. సకల జనులకు అంబేద్కర్ మార్గదర్శిలాంటి వాడన్నారు. అమిత్ షా మనువాద ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు. దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్‌ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనన్నారు. దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య, మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్‌ని విస్మరిస్తున్నారన్నారు. ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమన్నారు. బేషరతుగా కేంద్రమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్, గొడిసెల కార్తీక్, టికనంద్, క్రిష్ణమాచారి, సీపీఐ (ఎంఎల్) నాయకులు తిరుపతి, రమ్య పాల్గొన్నారు.

పరీక్షలు చేరువాయె... బోధన కరువాయె

- కేజీబీవీల్లో బాలికల చదువులపై సమ్మె ప్రభావం
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో యంత్రాంగం



నవతెలంగాణ కెరమెరి

సమగ్ర శిక్షా ఉద్యోగులు 20 రోజులుగా సమ్మె చేస్తుండడంతో కేజీబీవీ విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పాఠశాలల స్పెషల్ ఆఫీసర్ సహా ఉపాధ్యాయులు పూర్తిగా సమ్మెలో పాల్గొంటుండడంతో పాఠాలు బోధించే వారు కరవయ్యారు. విద్యార్థులు ఎవరికి వారే స్టడీ అవర్‌కే పరిమితమవుతున్నారు. క్రిస్మస్ సెలవుల్లో భాగంగా కొంత మంది విద్యార్థులు ఇళ్లకు వెళ్లి ఇంటికే పరిమితమయ్యారు. 20 రోజుల నుంచి నిరంతరంగా సమ్మె కొనసాగుతుండగా ఇంకా సిలబస్ పూర్తికాకపోగా వార్షిక పరీక్షల తేదీలు దగ్గరపడుతున్నాయి. ఇప్పటి వరకు పాక్షికంగా సమ్మెలో పాల్గొన్న కేజీబీవీ ఉపాధ్యాయులు శనివారం సాయంత్రం పూర్తి స్థాయిలో నిరవధిక సమ్మెలో పాల్గొంటామని పేర్కొంటూ జిల్లా విద్యాశాఖ అధికారికి నోటీసు ఇచ్చారు. దీంతో కేజీబీవీల్లో విద్యావ్యవస్థ పూర్తిగా స్తంభించనుంది.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా లోకల్ బాడీ పాఠశాలల్లో పని చేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులను డిప్యుటేషన్‌పై కేజీబీవీ పాఠశాలలకు పంపి పర్యవేక్షణ మాత్రమే చేసే ఏర్పాట్లకు చర్యలు చేపట్టనున్నట్టు సమాచారం. ప్రస్తుతం కేజీబీవీల్లో ఏలాంటి పాఠాలు బోధించడం లేదు. ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఎంఈఓలకు ప్రభుత్వం ద్వారా సర్క్యులర్ అందింది. రెండు రోజుల క్రితం ఓ మండలంలో పర్యవేక్షణకు పీజీ హెచ్ఎంను నియమించగా చేతులెత్తిసినట్టు వినికిడి. ప్రస్తుతం నాన్ టీచింగ్ సిబ్బంది బాలికల పర్యవేక్షణ చూస్తున్నారు. ఉదయం ఒకరు రాత్రి ఒకరు విధులు నిర్వర్తిస్తూ విద్యార్థులకు భోజనం, ఇతర వసతులపై మాత్రమే పర్యవేక్షణ చేస్తున్నారు. వారితో పాటు మండల విద్యాశాఖ అధికారులు కూడా పర్యవేక్షణలో భాగస్వాములవుతున్నారు. లోకల్ బాడీకి చెందిన ఎస్జీటీలను డిప్యుటేషన్‌పై నియమించడాన్ని ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి విధుల్లో చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తూ సమ్మెకు మద్దతు పలుకుతున్నారు.

ఆన్‌లైన్ తరగతులకు సన్నాహాలు

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెతో స్తంభించిన విద్యా వ్యవస్థను గాడిన పడేసేందుకు శనివారం సాయంత్రం జూం సమావేశం ద్వారా జిల్లా, మండల విద్యాశాఖ అధికారులకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆదేశాలు జారీ అయ్యాయి. కేజీబీవీల్లో చదివే పది, ఇంటర్ విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీంతో ఆ ఏర్పాట్లలో అధికారులున్నారు. జిల్లాలో మొత్తం 15 బాలికల కేజీబీవీలున్నాయి. ఇంత వరకు నెట్ సౌకర్యం లేని కేజీబీవీలకు ఆదివారం నుంచి నెట్ సౌకర్యం కల్పించే ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం నుంచి హైదరాబాద్ నుంచి నిర్వహించే ఆన్‌లైన్ తరగతుల ద్వారా కేజీబీవీ విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

చదువులపై ప్రభావం

ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులు చదివే ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులున్నారు. పదో తరగతి, ఇంటర్ చదివే విద్యార్థుల వార్షిక పరీక్షల తేదీలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. తొలుత ఇంటర్మీడియట్, ఆ తర్వాత పదో తరగతి పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పరీక్షల తేదీలను దృష్టిలో ఉంచుకొని డిసెంబరులోగా సిలబస్ పూర్తి చేయాల్సి ఉంది. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కారణంగా 20 రోజులు పాఠాలు వినడంలో విద్యార్థులు వెనకబడిపోయారు. ప్రత్యేక తరగతుల వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా మారింది. వార్షిక పరీక్షల ఫలితాలపై ప్రభావం చూపే ప్రమాదం ఉండటంతో ఆన్‌లైన్ ద్వారా పాఠాలు బోధించేలా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

జిల్లాలో కేజీబివి విద్యార్థుల వివరాలు

జిల్లాలో 16 కేజీబీవీలున్నాయి. ఇందులో మొత్తం 4085 మంది విద్యార్థులు చదువుతున్నారు. 10తరగతిలో 498 మంది బాలికలు, ఇంటర్‌లో 1169 మంది బాలికలు చదువుతున్నారు.

ఆన్‌లైన్ తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు

భాగ్యలక్ష్మి, కో-ఆర్డినేటర్, కుమురం భీం - ఆసిఫాబాద్

సమగ్ర శిక్షా ఉద్యోగులు నిరవధిక సమ్మెకు నోటీసు ఇచ్చారు. దీంతో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులపై ప్రభావం పడకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆన్‌లైన్ తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నాం. అన్ని కేజీబీవీల్లో ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం. పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ తరగతులు జరిగే అవకాశాలున్నాయి. భోజన వసతికి ఎలాంటి ఇబ్బందులు లేవు.

కలెక్టరేట్ ఎదుట పాటగూడవాసుల నిరసన



నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని పాటగూడ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎనాలి, కొలాంగూడ గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్ల సక్రమంగా రాకపోవడంతో తాగునీటికీ గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేసి అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చేతి పంపులు కూడా చెడిపోయి వాటి ద్వారా కూడా నీరు సక్రమంగా రావడం లేదని తెలిపారు. ఎనిమిది నెలల క్రితం మార్చి 28న కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ వచ్చి మా గ్రామం నీటి సమస్యను పరిశీలించి భీంపూర్ గ్రామంలో ఒక హెచ్‌పీ మోటర్ బిగించారు. దానికి కరెంట్ సరఫరా కావాలంటే మరొక ట్రాన్స్‌ఫార్మర్ కావాలని మిషన్ భగీరథ అధికారులు చెప్పారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ స్పందించి ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేసి రెండు రోజులలో గ్రామంలో నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వీటీడీఏ వైస్ ప్రెసిడెంట్ సిడాం పగ్గు, సిడాం గజ్జు, సిడాం జైతు, సిడాం భీంరావు, అన్నిగా, మారుతి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, కోట శ్రీనివాస్, నాయకులు కార్తీక్, రాజేందర్, ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

నిరంతరం పోరాడే సంఘం ఎస్ఎఫ్ఐ

- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు
- ఘనంగా 55వ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

విద్యార్థులతో పాటు విద్య రంగ సమస్యలపై నిరాతరం పోరాడే సంఘం ఎస్ఎఫ్ఐ అని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వసాకె సాయికుమార్, చాపిలే సాయిక్రిష్ణ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని జూనియర్ కాలేజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల, పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని తెలిపారు. 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందని తెలిపారు. నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరాంతరం పోరాటాలు నిర్వహిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకెళ్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రయివేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్న విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్, రక్షిత, యూస్ఫిరాణి, టీనా, శ్రీహర్షిత, తేజస్విని, అనుషయ, శృతి, వైభవ్ పాల్గొన్నారు.

కెరమెరి : విద్య రంగ సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా పోరాడుతున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ జిల్లా కమిటీ సభ్యులు శేఖర్, కళాశాల కమిటి పవన్, గీతాంజలి, శిరీష, కృష్ణ, సౌమ్య, కవిత, దీపిక పాల్గొన్నారు.

ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

నవతెలంగాణ-వాంకిడి

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సీఐ సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 31న మండలంలో పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందని, సాయంత్రం ఏడు గంటలకు నుండే 20 మంది పోలీస్ సిబ్బందితో కలసి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధాన రహదారుల్లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కెరమెరి : ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్సై గుంపుల విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోనిస్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. డిసెంబర్ 31 ఇయర్ ఎండింగ్ వేడుకలు, జనవరి 1 నూతన సంవత్సర వేడుకలలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అధిక శబ్దాల డీజే సౌండ్ సిస్టమ్ ఏర్పాటుకు అనుమతి లేదన్నారు.

కేసులను సత్వరమే పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పోలీస్ స్టేషన్‌లకు వచ్చే కేసులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ డీవీ.శ్రీనివాస్ రావు అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నేరాల కట్టడి కోసం అధికారులు సమిష్టిగా సమన్వయంతో మరింత శ్రమించడంతో పాటు నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలిస్తు ముందస్తూ సమాచార సేకరణ అవరమన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక, సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలన్నారు. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్‌తో పాటు, ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ కరుణాకర్, ఇన్స్‌పెక్టర్ రవీందర్, రెబ్బెన, వాంకిడి, జైనూర్ సీఐలు బుద్దె స్వామి, సత్యనారాయణ, రమేష్ ఉన్నారు.

సొసైటీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

శ్రీకొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ అందించే సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి- చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధర్వంలో ప్రతి మంగవారం నిర్వహించే ఉచిత కంటి పరీక్షలో ఎంపికైన క్యటరక్ట్ పేషంట్లను సొసైటీ ఖర్చులతో రవాణ, భోజనం సదుపాయం కల్పించి సోమవారం 12 మందికి ఆపరేషన్ కోసం బెల్లంపల్లి లయన్స్ కంటి ఆస్పత్రికి పంపించారు. డా.కొత్తపల్లి అనిత, డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలలో వేల మందికి ఆపరేషన్ చేయించామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆపరేషన్ చేయించికొని లబ్ధి పొందిన వారు మరి కొంతమందినీ ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో అరుణ్ లోయ, గోపి, కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సంఘీభావ దినం విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యుత్ రంగ ప్రయివేటీకరణను అడ్డుకోవడంతో పాటు కార్మికులను కాపాడుకోవడం లక్ష్యంగా నేడు చేపట్టనున్న పోరాట సంఘీభావ దినోత్సవం జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ కోరారు. జిల్లా కేంద్రంలో సంఘీభావ దినంకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవసారి ఏర్పడిన మోడీ ప్రభుత్వం గతంలో కన్నా మరింత దూకుడుగా ప్రజా వ్యతిరేక, వినాశకర విధానాలను అవలంబిస్తున్నదన్నారు. విద్యుత్ రంగంపై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దాడి ఇందుకు తార్కాణమన్నారు. ఈ కాలంలోనే చండీగఢ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో డిస్కంలను ప్రయివేటీకరించే ప్రయత్నాలు మొదలయ్యాయని ఆరోపించారు. దాదాపు అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్లు నెలకొల్పడం ద్వారా దొడ్డి దారిన ప్రయివేటీకరించే ప్రయత్నాలు ఊపందుకున్నాయని, పవర్ గ్రిడ్, సభ స్టేషన్లను గంపగుత్తగా ఔట్సోర్స్ చేయమని ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. పునరుత్పత్తి ఇంధన సరఫరా కాంట్రాక్టులు చేజిక్కించుకుని, అధిక ధరలకు విద్యుత్ అమ్మజూపుతున్న అదానీపై లంచాలు ఇచ్చి మరీ ఈ కాంట్రాక్టులు దక్కించుకున్నాడన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయని గుర్తు చేశారు. అయిన స్మార్ట్ మీటర్ల అమలు సహా అన్ని కాంట్రాక్టులూ అదానీకే కట్టబెట్టారన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యుత్ రంగ కార్మికులు వీరోచితమైన పోరాటం సిద్ధమయ్యారని అందుకే నేడు జిల్లా కేంద్రంలో విద్యుత్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమానికి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి, జిల్లా నాయకులు నంది పద్మ, టి.సమ్మయ్య మాట్ల రాజు, దుర్గప్రసాద్ పాల్గొన్నారు.

కేసు నమోదు చేసి..రిమాండ్‌కు తరలించి

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని దింద, బండేపల్లి పరిధిలోని అటవీ భూమిని ఆక్రమించుకొని వ్యవసాయ సాగు చేస్తున్నారన్న సమాచారంతో ఆత్రం భీంరావుపై కేసు నమోదు చేశారు. సోమవారం కోర్టుకు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించామని అటవీ శాఖ అధికారి మోహన్ తెలిపారు.

చైనా మాంజలు అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సంక్రాంతి పండుగ నేపథ్యంలో గాలిపటాలు ఎగురవేయడం కోసం చైనా మాంజలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ రేంజ్ అధికారి గోవింద్ చంద్ సర్దార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అటవీశాఖ అధికారులు రానున్న రోజుల్లో దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారన్నారు. ఒకవేళ నిషేధిత మాంజలు కనిపిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలతో పాటు పక్షులకు ఇబ్బంది కలిగించే మాంజాలు అమ్మకూడదని, అధికారులకు సహకరించాలని పేర్కొన్నారు.

పిండీ గిర్ని ప్రారంభం

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘ సభ్యురాలు మహాత్మే లక్ష్మికీ పీఎంఎఫ్ఎంఐ పథకం కింద 30 శాతం సబ్సీడీతో రూ.216000 విలువ గల పిండి గిరిని మంజూరైంది. సోమవారం ఎస్‌బీఐ మేనేజర్ నందకిషోర్ పిండి గిరినిని ప్రారంభించారు. కార్యక్రమంలో డీపీఎం సారయ్య ఫీల్డ్ ఆఫీసర్ వివేక్, ఏపీఎం మహేష్ పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత



నవతెలంగాణ-కెరమెరి

అడవుల సంరక్షణ అందరి బాధ్యతని ఎఫ్ఆర్ఓ మజారుద్దీన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామస్తులకు అటవీ జంతువుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవి జంతువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఎవరైనా అక్రమంగా కలప తరలిస్తే అటవీ అధికారులకు తెలియజేయాలన్నారు. అటవీ ప్రాంతంలో నిప్పు పెట్టకూడదని అది పర్యావరణానికి ముప్పు కలిగిస్తుందన్నారు. అటవీ జంతువుల సంరక్షణ వల్ల పర్యావరణ సమతుల్యం సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో అటవీ అధికారులు రామయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల్లో జిల్లా నాయకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మూడు రోజులుగా నల్గొండలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆరవ రాష్ట్ర మహాసభల్లో జిల్లా నాయకులు హాజరయ్యారు. మొదటిరోజు సభ నిర్వహించగా మిగతా రెండు రోజులు జిల్లాల వారీగా రిపోర్టులను ప్రవేశపెట్టారు. ఆసిఫాబాద్ జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి రాష్ట్ర మహిళా నివేదిక ప్రవేశ పెట్టారు. మన జిల్లా తరుపున నివేదికలను జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి ఊశన్న, జిల్లా ఉపాద్యక్షులు సోయం ఇందూరావు సమర్పించారు. ఈ సమావేశాల్లో జిల్లా నుండి జిల్లా కార్యదర్శులు హేమంత్ షిండే, రాజకమలాకర్ రెడ్డి, జాదవ్ సుభాష్, జుట్టు మహిపాల్, నాయకులు రాజలింగు, పథ్విరాజు, శివానంద్, హరీష్, గంగాధర్ పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని ధరోగపెల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఐటీడీఏ నిధుల ద్వారా బీటీ రోడ్డు మంజూరు చేయించి రోడ్డు పూర్తిచేశారు. దీంతో సోమవారం ఆయన చిత్రపటానికి గ్రామస్తులు పాలాభిషేకం చేసి ధన్యవాదలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాధ్గిరి దేవాజీ, నాయకులు జెట్టి రాజయ్య, బాపు, పెంటయ్య, ఇస్తారి, బండన్న, జంగయ్య పాల్గొన్నారు.



మట్టి అక్రమ రవాణాను అరికట్టాలి

నవతెలంగాణ-తాండూర్



ప్రభుత్వ భూముల్లో నుంచి అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి తహసీల్దార్ జ్యోష్నకు వినతి పత్రం ఇచ్చారు. బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల దగ్గరలో ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్‌కు సంబంధించిన భూముల్లో నుండి ట్రాక్టర్లతో అక్రమంగా మట్టి తరలిస్తూన్నరని తెలిపారు. ప్రభుత్వ భూముల్లోని మట్టిని అక్రమంగా రవాణా చేస్తూ అక్రమార్కులు లక్షల్లో సంపాదిస్తున్నారని ఆరోపించారు. మట్టి రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-నస్పూర్



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సర్వ శిక్ష అభియాన్ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించి న్యాయమైన వేతనాలు అందించాలని సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం పేర్కొన్నారు. సోమవారం సర్వ శిక్ష అభియాన్ సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు ప్రకటించారు. అందరికీ విద్య అనేది రాజ్యాంగంలో పొందుపరిచిన కీలక సూత్రమని, ఆ బాధ్యతను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించడం కూడా రాజ్యాంగ బద్ధమని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఉపాధ్యాయులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు కనుకుంట్ల మల్లయ్య, ప్రదీప్, రాదేశాం సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

వ్యసనాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలి



నవతెలంగాణ-లక్షెట్టిపేట

విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని లక్షెట్టిపేట ఎస్ఐ పి సతీష్ కుమార్ అన్నారు. సోమవారం యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం బంగారు భవిష్యత్తుకు బాటలు వేదాం అనే నినాదంతో ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్లను ఎస్ఐ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు ఎల్లపుడు దూరంగా ఉండి తమ లక్ష్యాల వేటలో ఉండాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని అనుకోని సందర్భలలో మానసిక స్థితి బాగా లేక అలవాటైన కొన్ని చెడు వ్యసనాలు మీ కుటుంభలనే నాశనం చేసే విధంగా మారుతాయనే విషయాన్ని యువత, విద్యార్థులు గుర్తుంచుకోవాలని కోరారు. మీకు ఈ వయస్సులో అన్ని విషయాలు తెలుసుకోవాలనే ఆత్రుత ఉండటంలో తప్పు లేదు కానీ అవి మంచి విషయాల వరకే ఉండాలి తప్ప మీ జీవితాలను, మీ లక్ష్యాలను పాడు చేసే విధంగా ఉండదని యువతకు సూచించారు. డ్రగ్స్ తీసుకున్న వారిని ప్రోత్సహించిన కఠినమైన శిక్షలు ఉంటాయి. మీరు కేసులలో చిక్కుకునే ప్రమాదం కూడా ఉంది కాబట్టి దాని వల్ల మీరు ఎలాంటి ఉద్యోగాలకు కూడా అప్లై చేసుకోలేరు కాబట్టి యువత, విద్యార్థులు అంత కూడా మత్తు పదార్థాలకు దూరంగా క్షేమంగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నవతెలంగాణ-జన్నారం

గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతుందని ఎంపీడీఓ శశికళ అన్నారు. సోమవారం జన్నారం మండలంలోని పోన్కల్ అనుబంధ జువ్విగూడలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగింది. సర్వే తుది గడువు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ శ్యామల సర్వే నిర్వహించారు. యాప్‌లో ఉన్న పేర్ల ఆధారంగా వారి ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలను సేకరించారు. మంగళవారం సర్వేకు తుది గడువని, ప్రజలు ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా వివరాలు ఇవ్వాలని ఎంపీడీఓ శశికళ ఈఓ రాహుల్ కోరారు.

వరి నారుపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-మందమర్రి

వరి నారు వేర్లను రసాయన ద్రావణంలో ముంచుటపై మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి రైతులకు అవగాహన కల్పించారు. సోమవారం పొన్నారం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి వరి నారుని పొలంలో నాటు వేసే సమయంలో నారు వేర్లను రసాయనిక ద్రావణంలో ముంచి నాటు వేయుటపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ విధానానికి క్లోర్ పైరిఫాస్ రసాయనిక ద్రావణాన్ని 2 మీ.లీ 1 లీటరు నీటికి కలిపి డ్రమ్ములో తయారు చేసుకొని ఈ ద్రావణంలో నారు మడి నుండి తీసిన నారు వేర్లను దాదాపు 12 గంటల పాటు ఉంచి నాట్లు వేసుకొన్నట్లైతే ప్రధాన పొలంలో ఒక నెల రోజుల వరకు ఎటువంటి రోగ కారక పురుగులు బారిన పడకుండా పంటను కాపాడుకోవచ్చని తెలిపారు.

ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి



నవతెలంగాణ-జన్నారం

ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని సీపీఐ(ఎం) మండల నాయకులు కొండ గొర్ల లింగన్న, అంబటి లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని రాయికుంట, గిరిజన గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. గ్రామంలోని ప్రజల సమస్యలు, రేషన్ కార్డులు, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహలక్ష్మి పథకాలు అందని ప్రజలను గుర్తించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు దాసర్ల రాజన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటి పట్టాలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-జైపూర్



నిలువ నీడ లేనటువంటి నిరుపేదలైన గుడిసె వాసులకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. చెన్నూర్ శివారు బావురావుపేట్‌లో గల ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న పేదల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. సోమవారం గుడిసె వాసులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన సీపీఎం నాయకులు గుడిసెలు వేసుకున్న వారి స్థలాలకు పట్టాలు ఇవ్వడమే కాకుండా ఇందిరమ్మ పథకం ద్వార ఇండ్లు మంజూరు చేస్తూ రూ. 10 లక్షలు ఆర్థిక సహాయంగా అందించాలని సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి బోడంకి చందు మాట్లాడుతూ బావురావుపేట్ శివారు సర్వే నెంబర్ 8లో గల ప్రభుత్వ భూమిలో గత రెండు సంవత్సరాల క్రితం గుడిసెలు వేసుకున్న పేదలు ఎండా వాన చలిని లెక్క చేయకుండా గుడెసెల్లో మగ్గుతున్నారని తెలిపారు. ఇక్కడ గుడిసెలు వేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆవాజ్ యోజన పథకం ద్వార ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్పోరేటర్లకు వేల కోట్లు రాయితీల ద్వార కట్టబెడుతున్న కేంద్ర ప్రభుత్వం పేదల విషయంలో రాయితీలు విడుదల చేయకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లలో బావురావుపేట్ శివారులో గుడిసెలు వేసుకున్న పేదలకు మొదటి ప్రాధాన్యతగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ స్పందించాలని, రెండు సంవత్సరాలుగా గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారికి న్యాయం చేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి వారికి నీడ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు శ్యామల, ఉమారాణి, సమ్మక్క, బోండ్ల సరిత, శారద, రాజేశ్వరి, రమాదేవి, రేణుక, యామిని, కుమార్, బూదక్క, సంధ్య పాల్గొన్నారు.

కబ్జాకు గురైన రాముని చెరువుని కాపాడాలి

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పౌర సేవ సంఘం నాయకులు



నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లా కేంద్రంలో కబ్జాకు గురి అయినా రాముని చెరువు స్థలాన్ని కాపాడాలని కోరుతూ మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతి పత్రం అందించారు. స్వచ్ఛంద పౌర సేవా సంస్థ నాయకులు సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదుచేసిన నాయకులూ మాట్లాడుతూ జిల్లా కేంద్రం నడిబొడ్డున ఉన్న రాముని చెరువుకట్ట స్థలాన్ని హైటెక్ సిటీ, జాఫర్‌నగర్‌లకు చెందిన పలువురు కబ్జా చేసి రోడ్లు, భవనాలు నిర్మిస్తున్నారని తెలిపారు. వాకింగ్ చేసే వారికీ ఇబ్బందులు అవుతున్నాయని, అన్ని వైపులా ప్రహరీ హద్దులు ధ్వంసం అయినందున తిరిగి హద్దులు నిర్మించి కబ్జా ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో చెరువు పూర్తిగా కబ్జాకు గురి అవుతుందని ఆరోపించారు. ప్రజలకు అత్యంత అవసరమైన జలవనరుల సంరక్షణకు స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు తెలిపారు. మున్సిపల్ ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించి సత్వర చర్యలు చేపట్టేలా చూడాలని కోరారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు రాముని చెరువుపై దష్టి పెట్టి చెరువులోకి మురికి నీరు రాకుండా సీవరేజ్ ప్లాంటును ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పౌరసేవా సంఘం అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి తులా మధుసూదన్, సభ్యులు రంగు రాజేశం, ప్రదీప్ కుమార్, రాధేశ్యామ్, సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

నార్కోటెక్ డాగ్‌తో పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-తాండూర్



బెల్లంపల్లి-2 టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రడగాంబాలబస్తిలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రూరల్ సీఐ, ఎస్ఐ పోలీస్ సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో బాగంగా నార్కోటెక్ డాగ్‌తో తనిఖీలు నిర్వహించారు. గంజాయి మత్తు పదార్థాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏసీపీ తెలిపారు. ధ్రువ పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలను 2 ఆటోలను సీజ్ చేశారు. యువత మద్యం, డ్రగ్స్‌లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోరారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. పట్టణ ప్రజలు కాలనీల్లో స్వీయ రక్షణకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు. భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ ఆఫ్జలుద్దీన్, బెల్లంపల్లి-2 టౌన్ ఎస్ఐ మహేందర్, తాళ్ళగురిజాల ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని సాక్షర పాఠశాలలో సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ వృత్తిరీత్యా సింగరేణి ఉద్యోగి కావడంతో ఉపాధ్యాయురాలిని పాఠశాల ఇన్‌చార్జిగా నియమించారు. ఇటీవల పాఠశాల ఇన్‌చార్జిని మార్చడంతో పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయురాలు పాఠశాలకు రావడం మానేశారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల్ని పాఠశాలకు పంపించమని, గతంలో పనిచేసిన ఉపాధ్యాయురాళ్లు వస్తేనే పంపిస్తామంటూ పాఠశాలలో ఆందోళన చేశారు. అంతే కాకుండా ఇటీవల నియమించిన ఉపాధ్యాయురాలిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఆందోళన విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, పోలీసులు అక్కడికి చేరుకున్నారు. తల్లిదండ్రుల డిమాండ్లను ప్రిన్సిపాల్ ఒప్పుకోవడంతో సమస్య సద్దుమనిగింది. ఈ పాఠశాలలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

బీసీ కులాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ-జైపూర్



భీమారం గ్రామ పంచాయతీలో అత్యధిక జనభా ఉన్న బీసీ కులాలకు సర్పంచ్ రిజర్వేషన్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని బీసీలు కోరారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ ఎన్నికల నిర్వాహణలో మేజర్ గ్రామ పంచాయతీ అయిన భీమారం జీపీ బీసీలకు కెటాయించే విధంగా ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు బీసీ కులాల వారికి అవకాశం లభించలేదని ఆవేధన వ్యక్తం చేశారు. 1996 సంవత్సరంలో ఒకే ఒక్క సారి బీసీ జనరల్‌కు రిజర్వేషన్ వర్తించిందని ఆ తదుపరి ప్రతి సారి బీసీలకు అన్యాయం జరుగుతోందని తెలిపారు. ప్రధానంగా పద్మశాలి, యాదవ(గొల్ల) ముదిరాజ్, గీతా కార్మికులు(గౌడ్స్) కుమ్మరి, మున్నూరు కాపు, చాకలి, మంగళి, పెరక, కటిక మాలి, మేర, విశ్వబ్రహ్మణ తదితర కులాల జనాభా 56 నుండి 64 శాతం ఉన్నట్లు రికార్డుల్లో తేలిందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బీసీలకు రాజకీయ అవకాశం ఉందని ద్రాక్షగా మిగిలిపోతుందని ఆవేధన వ్యక్తం చేశారు. ఇదిలావుండగా జనరల్ స్థానంగా ప్రకటించిన సందర్భంలో ఈ గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్థికంగా ఉన్నటువంటి అగ్రవర్ణాల వారు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ బీసీ కులాల వారిని రాజకీయంగా ముందుకు రానివ్వడం లేదని తెలిపారు. 2025 సంవత్సరంలో నిర్వహించ తలపెట్టిన సర్పంచ్ ఎన్నికల్లో బీసీ కులాలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

ఇటుక బట్టి వెంటనే మూసి వేయాలి



నవతెలంగాణ-జైపూర్

ముదిగుంట శివారులో ఏర్పాటు చేసిన ఎంఎస్‌వీ ఇటుక బట్టిని వెంటనే మూసి వేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్ మాదిగ కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతీ పత్రాన్ని అందజేశారు. ఇటుక బట్టితో కాలుష్యంతో ముదిగుంట ఎస్సీ కాలనీకి చెందిన వారు తీవ్రమైన అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు. ఇండ్ల మధ్యలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టి నుండి వ్యర్థ కాలుష్యం వెలువడి చిన్న పిల్లలు, వయోవృద్ధులు శ్వాసకోష సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేగుంట నారాయణ, ముదిగుంట అధ్యక్షుడు కోతుకంటి సుమన్, యువ నాయకులు ఏముర్ల అరుణ్, లింగంపల్లి రాజకుమార్, పోతుగంటి సాయిరాం, ఎముర్ల వెంకటేష్, రేగుంట అంజీ, ఏముర్ల వెంకటేశ్, ఏముర్ల శిరీష, లింగమ్మ, లక్ష్మి, చంద్రమ్మ పాల్గొన్నారు.

స్లేట్ పాఠశాలలో ముగిసిన మోడల్ యునైటెడ్ నేషన్స్



నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలోని స్లేట్ పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం సోమవారం ముగిసింది. కార్యక్రమంలో మూడు కమిటీలైన యూఎన్‌హెచ్ఆర్సీ, ఈసీఓఎస్ఓసీ లోకసభలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్లేట్ పాఠశాలల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ శిరీన్ ఖాన్‌లు బహుమతులు అందజేశారు.

సీఏలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి సన్మానం



నవతెలంగాణ-మందమర్రి

నార్లాపూర్ గ్రామానికి చెందిన బుడిగె సమ్మయ్య, రాజేశ్వరి కుమారుడు శివ కుమార్ చార్టెడ్ అకౌంట్స్‌లో ఉత్తీర్ణత సాధించడంతో సోమవారం కురుమ సంఘం జిల్లా అధ్యక్షురాలు బండి రమశంకర్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన శివ కుమార్ చిన్ననాటి నుండి చదువులో రానిస్తూ ఉన్నతంగా ఎదగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షేగొండ శంకరయ్య, ఏనుగుల బీరయ్య, పోషన్న, సుధాకర్, సత్యనారాయణ, సాగర్, మల్లన్న, ఒగ్గు మల్లయ్య, గోపాల్, తిరుపతి, రమేష్, సురేష్, గట్టయ్య పాల్గొన్నారు.

క్రీడా జట్టుకు ఘన స్వాగతం



నవతెలంగాణ-మంచిర్యాల

డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో నిర్వహించిన సీఎం కప్ హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ బాలికల జట్టు ఘణ విజయం సాధించి బంగారు పథకంతో మంచిర్యాల జిల్లా కు వచ్చిన సందర్భంగా సోమవారం మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గొనె శ్యామ్ సుందర్ రావు క్రీడాకారులకు ఘన స్వాగతం పలికారు. క్రిడ కారులకు స్వీట్‌లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కోచ్ సునార్కర్ అరవింద్‌ను అభినందించారు. కార్యక్రమంలో అల్లువెల్లి రమేష్‌రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి, జిల్లా డివైఎస్ఓ కీర్తిరాజవీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్, సీనియర్ క్రీడాకారులు సాయి, కళ్యాణ్, విశాల, శృతి, వర్ష పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

మంచిర్యాల : మంచిర్యాల మున్సిపల్ సాధారణ సమావేశం సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ సళ్ళ మహేష్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ సాధారణ నిధుల కింద రూ.71. లక్షలతో అభివృద్ధి పనుల నిర్వహణకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. వివిధ పత్రికల్లో ప్రచురితమైన టెండర్ ప్రకటనలు బిల్లులు మున్సిపల్ సాధారణ నిధుల నుండి చెల్లించేందుకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, ఇంజనీర్ మసూద్ అలీ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
మంగళవారం | డిసెంబర్ 31, 2024 | www.navatelangana.com

ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వర్ రావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



కొండపల్లి గ్రామ శివారులో సోమవారం ఉదయం పులి పాదముద్రలు కనిపించడంతో అటవీశాఖ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. సోమవారం ఉదయం అటుగా వెళ్లిన గ్రామస్తులకు పులి పాదముద్రలు కనిపించడంతో అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీశాఖ అధికారులు పులి అడుగులేనని ధ్రువీకరించారు. గ్రామస్తులు ఆ వైపు ఎవరూ వెళ్లకూడదని అటవీ అధికారులు గ్రామస్తులకు సూచించారు. కొండపల్లి గ్రామ శివారు నుండి గొల్లదేవార ప్రాంతానికి పులి వెళ్లే అవకాశం ఉన్నట్టు అటవీ శాఖ అధికారులు తెలిపారు.

మహిళా చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్‌చార్జి మాట్లాడుతూ మహిళలపై హింస, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు ఎవరైనా గురైతే వెంటనే షీటీంను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాలు ఫేస్ బుక్, వాట్సప్, ఇన్స్‌స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100, షీ టీం ఆసిఫాబాద్ ఫోన్ నంబర్ 8712670564ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయ సిబ్బంది, షీ టీం సభ్యులు శ్రీలత, స్వప్న పాల్గొన్నారు.

రిటైర్డ్ అంగన్‌వాడీలకు సన్మానం



నవతెలంగాణ-బెజ్జూర్

ఉద్యోగ విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయలకు సోమవారం బెజ్జూర్‌లో ఐసీడీఎస్ సీడీపీఓ విజయలక్ష్మి సూపర్‌వైజర్ కరుణ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి ఉంటుందని తన పదవి కాలంలో చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. 40 సంవత్సరాల పాటు అంగన్‌వాడీ టీచర్‌గా సేవలందించిన వారిని ప్రజలు ఎప్పుడు మర్చిపోరన్నారు. ప్రభుత్వం ఉద్యోగ విరమణ పొందిన వారికి పారితోషికాన్ని అందిస్తుందన్నారు. అనంతరం విరమణ పొందిన టీచర్లు, ఆయలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయలు పాల్గొన్నారు.

జాతర వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కెరమెరి మండలం పాట్నాపూర్‌లో గల వంగెపురి ఓంరాజ్ భీమయ్యక్ స్వామి దేవస్థానం ఆవరణలో నిర్వహించే సట్టి జాతర ఉత్సవాల వాల్ పోస్టర్లు జిల్లా కేంద్రంలో మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్ నిర్వాహణ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 2 నుండి జనవరి 4 వరకు నిర్వహించే జాతర విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఆత్రం ధర్ము, టెకం గంగారం, మడావి రాజు, సిడాం భీంరావు, ఆత్రం మాదవ్ రావ్, కొర్వేట చిన్ను, ఆత్రం చిన్నభీము పాల్గొన్నారు.

దరఖాస్తుల కాపీలను సమర్పించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

2017-18 నుండి 2024-25 సంవత్సరం వరకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్, యూనివర్సిటీ, ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెండింగ్ ఉపకార వేతనాలకు సంబంధించి దరఖాస్తు ప్రతులను జనవరి 20లోగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సజీవన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫీజుకు సంబంధించి ఈ-పాస్ వెబ్ సైట్‌లో చాలా దరఖాస్తులు నో ఫీస్ అని చూపించడం జరుగుతుందని, ఆయా కళాశాలల యాజమాన్యాలు సంబంధిత సాంఘీక సంక్షేమ, పీఎంయూ సెంటర్ లో సంప్రదించి ఫీ స్ట్రక్చర్‌లో అప్డేట్ చేసుకోవాలన్నారు. ఒకవేళ చేసుకోనని కళాశాలలకు ఉపకార వేతనాలు, ట్యూషన్ ఫీజు రాకపోతే పూర్తి బాధ్యత సంబంధిత కళాశాలల యాజమాన్యాలే వహించాల్సి ఉంటుందన్నారు. అలాంటి యాజమాన్యాలపై శాఖపరమైన చర్యలకు పై అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు.

గ్రామ పంచాయతీ భూమిని కాపాడాలి

నవతెలంగాణ-బెజ్జూర్

బెజ్జూర్ గ్రామ పంచాయతీకి చెందిన పాత పోలీస్ స్టేషన్ సర్వే నెంబర్ 760 గల భూమి కొందరు ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు ఏర్పాటు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకొని గ్రామస్తులు కోరారు. సోమవారం తహసీల్దార్‌ను కలిసి ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువైన ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసి కట్టాడాలు చేపట్టారన్నారు. దీని కారణంగా జీపీకి రావాల్సిన ఆదాయం కోల్పోతుందన్నారు. సర్వే చేసి గ్రామ పంచాయతీకి ఆ భూమిని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు దేవాజీ, సల్మాన్, మల్లేష్, షణ్ముఖచారి, వెంకటేష్ ఉన్నారు.

పాదయాత్ర భక్తులకు పండ్ల పంపిణీ

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని రవీంద్రనగర్-1 గ్రామంలో మణికంఠ టైలర్ షాప్ చప్ప సుధాకర్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలోని వేమనపల్లి, కన్నెపల్లి మండలాల నుండి మహారాష్ట్రలోని చప్రాడ కార్తీక్ మహారాజ్ దేవస్థానంకు భక్తులు పాదయాత్ర చేపట్టారు. భక్తులకు పండ్లు, అల్పాహారం పంపిణి చేశారు. కార్యక్రమంలో చౌదరి నవీన్, ఉమా మహేష్, వెంకన్న ఉన్నారు.

ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజావాణిలో అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఆయా సమస్యలపై ప్రజలు అర్జీలను అందిస్తు, పరిష్కరించాలని విన్నవించారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులకు వాటిని అందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా మొత్తం 108 అర్జీలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కార మార్గాలను చూడాలని, కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఇబ్బందులు, సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. అదే విధంగా అర్జీపై తీసుకుంటున్న చర్యల గురించి ఫిర్యాదుదారుడికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటర్లు సరఫరా చేయాలి..

తాంసి మండలంలోని ఘోట్కూరి గ్రామంలో జిల్లాలో ఇతర గ్రామాల దళిత బస్తీ రైతులకు కరెంట్ మోటార్లు వెంటనే సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషాను కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ప్రభాకర్, సురేష్, అశోక్, కిషోర్, స్వామి, వినోద్ ఉన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..

ఐటీడీఏ సీఆర్టీ, కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లంబాడీల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్, మండలాధ్యక్షుడు రాథోడ్ సందీప్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ రాజర్షిషాను కోరారు.

నిర్మల్ : ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, అందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉట్నూర్ : గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఛాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను ఆమె స్వీకరించారు. గాదిగూడ మండలం సిద్వం గ్రామానికి చెందిన లక్ష్మిబాయి తనకి త్రీఫెజ్, బోరెవెల్ మంజూరు చేయాలని, నార్నూర్ మండలం నార్నూర్ గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ తనకు కారు లోన్ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ వసంతరావు, ఏపీఓ పీవీటీజీ మెస్రం మనోహర్, ఐసీడీఎస్ సీడీపీఓ ఉమాదేవి, మేనేజర్ లింగు, జేడీఎమ్ నాగభూషణం, డీపీఓ ప్రవీణ్ సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇవ్వనున్న ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సర్వే జిల్లాలో పకడ్బందీగా కొనసాగుతున్నట్లు అదనపు కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్ ఆర్డీఓ లోకేశ్వరరావుతో కలిసి హాజరై ఇండ్ల సర్వేకు సంబంధించిన పరిస్థితి వివరించారు. ఈ సందర్భంగా ఎండీ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా కొనసాగుతుందని తెలిపారు. ప్రక్రియ నిర్వహణకు నియమించిన సర్వే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఇండ్ల ఫోటోలు, ఇంటి యజమానుల వివరాలు సేకరించి ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేస్తున్నారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అంజయ్య, హౌసింగ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, ఈడీఎం గౌతమ్ పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో బహిరంగ జిమ్ములు ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ కోరారు. సోమవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపల్‌లో చాలామంది యువత, వాకర్స్ వ్యాయామం చేయటానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారి కోసం ఓపెన్ జిమ్‌లు, జనకాపూర్ మైదానంలో సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఇతర జిల్లాలో మాదిరిగా ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేస్తే ఏ మంచి చేసే వారికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలన్నారు. జనకాపూర్‌లో గల క్రీడా మైదానం అసౌకర్యాలతో ఉందని, రాత్రివేళలో మందుబాబులకు అడ్డాగా మారిందని దీంతో ఉదయం వాకర్స్ ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ అధ్యక్షుడు గేడం టీకానంద్, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్, వడ్లూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

జీఓ విడుదల చేయకుంటే రేపటి నుండి సమ్మె



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సివిల్ సప్లయి రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన రేట్లకి సంబంధించిన జీఓ విడుదల చేయకుంటే రేపటి నుండి నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఉపేందర్ తెలిపారు. అదనపు కలెక్టర్ డేవిడ్‌కు సమ్మె నోటీసు అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 4న జరిగిన ఒప్పందం ప్రకారం పెంచిన రేట్లకు సంబంధించిన జీఓ వెంటనే విడుదల చేయాలన్నారు. హమాలీ రేట్లు క్వింటాల్‌కు రూ.35 చేయాలన్నారు. దసరా పండుగకు ఇచ్చే స్వీటుకు రూ.800 నుండి 1200లకు పెంచాలన్నారు. 350కిలోల బెల్స్ బండల్‌కు ఒక్కటికి ఎగుమతి, దిగుమతికి 200లకు పెంచాలన్నారు. ఈయస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. వీటితో పాటు ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయి హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్టుపల్లి సుధాకర్, ఉపాధ్యక్షులు కుమార్, జిల్లా కార్యదర్శి దత్తు, జిల్లా కమిటీ సభ్యులు రాజు, రాజన్న, దొందు రావు పాల్గొన్నారు.

తహసీల్దార్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



లింగాపూర్ మండల తహసీల్దార్‌గా బాబు రాజేంద్రప్రసాద్ అందించిన సేవలు మరువలేనివని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమానికి ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వర్ రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని లింగాపూర్ మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న బాబు రాజేంద్రప్రసాద్ అందించిన సేవలు మరువలేనివన్నారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా నిజాయితీతో పనిచేసే ఉద్యోగ విరమణ పొందడం అభినందనీయమన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన తహసీల్దార్ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి మధుకర్, తహసీల్దార్ రామ్‌మోహన్, రిజయ్ అలీ, శ్రీనివాస్, డిప్యూటి తహసీల్దార్లు పోచయ్య జితేందర్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఈఓలకు షోకాజ్ నోటీసులపై పునరాలోచించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



నెలవారీ బిల్లుల ఆలస్యంపై మండల విద్యాధికారులకు ఇచ్చిన షోకాజ్ నోటీసులపై అధికారులు పునరాలోచించాలని పీఆర్‌టీయూటీఎస్, ఎస్టీయూ నాయకులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఏఓ మధుకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులతో పాటు ఇతర బిల్లులు చేయడం మండల విద్యాధికారులకు తలకు మించిన భారంగా మారిందన్నారు. బిల్లుల ఆలస్యం విషయంలో ఇచ్చిన షోకాజు నోటీసులు వెనక్కి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఏటుకూరి శ్రీనివాసరావు, అనిల్ కుమార్, తుకారాం, మాణిక్ రావు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని ఇంధన్‌పల్లి అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా తరళిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను సోమవారం ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ పట్టుకున్నారు. పట్టుకున్న టాక్టర్ను రేంజ్‌కి తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పమన్నారు. టైగర్ జోన్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అక్రమంగా అడవిలోకి వెళ్లి ఇసుకను తీయడం నేరమన్నారు. ట్రాక్టర్‌ను పట్టుకున్న వారిలో అటవీ అధికారులు ఉన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి సన్మానం



నవతెలంగాణ-జైపూర్

మండలం టేకుమట్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేసి ఉద్యోగవిరమణ పొందిన పీటర్సన్ జయశ్రీని గ్రామస్తులు సోమవారం సన్మానించారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం ద్వార మండల విద్యాధికారి శ్రీనివాస్‌తో కలిసి ఉపాధ్యాయురాలు జయశ్రీని పూల మాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశు గణనకు సహకరించండి



నవతెలంగాణ-తాండూర్

మండలంలో నిర్వహించే గణన కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని మండల పశు వైద్య అధికారి పీవీ నరసింహారావు కోరారు. పశు గణన కోసం మండలోని పశు వైద్య సిబ్బంది దుర్గం కళ్యాణ్, అన్నం మల్లేష్, సికినం సాయి, దాడి చంద్రదాసు, రాధిక పశు గణన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పశు సంపద గల రైతులు ఆవులు, గేదెలు, ఎడ్లు, గొర్రెలు, మేకలు, పందులు, పిల్లులు, కుక్కలు, కుందేల్లు, కోళ్లు, బాతుల వివరాలు అందించాలని తెలిపారు. రాష్ట్రంలో పశు సంపద గణాంకాల వివరాలు పొందుపరచడం పశు గణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు వీలు కల్పించుకొని సిబ్బందికి వివరాల అందించి సహకరించాలని కోరారు.

ఇందారం ఓసీ ఫిట్ కార్యదర్శిగా ఎస్కే వలీ

నవతెలంగాణ-జైపూర్

శ్రీరాంపూర్ ఏరియా పరిధి ఇందారం ఓపన్‌కాస్ట్ గని హెచ్ఎంఎస్ పిట్ కార్యదర్శిగా ఎస్కే వలీని నియమిస్తున్నట్లు హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ సోమవారం ప్రకటన పేర్కొన్నారు. హెచ్ఎంఎస్ నాయకత్వంలో గతంలో కార్మికుల సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యం కావడంతో పాటు యూనియన్ బలోపేతానికి అయన కృషి చేసినట్లు తెలిపారు. యూనియన్ కార్యక్రమాల్లో చురుగ్గా పాలుగొంటున్న ఎస్కే వలీకి ఇందారం ఓపన్‌కాస్ట్ గని పిట్ కార్యదర్శి బాధ్యతలు అప్పగించడం జరిగిందని హెచ్ఎంఎస్ వైస్ ప్రసిడెంట్ తిప్పారపు సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి అనిల్‌రెడ్డి తెలిపారు.

తిరుమల ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తిరుమల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సామల రవి, రాజు యాదవ్, బండ సునీల్ కుమార్, కుర్ర రవీందర్, అయతీ, సుమంత్, బండ మల్లికార్జున్, కూరపాటి శివమని పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీకి రూ.12వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

భూమిలేని వ్యవసాయ కూలీకి రూ.12వేలు ఇవ్వాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ మాట్లాడుతూ భూమిలేని ప్రతి కూలికి సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం విధానాలు రూపొందించడానికి వ్యవసాయ కార్మిక సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఉపాధి హామీ కూలీలే కాకుండా వ్యవసాయంలో పనిచేసే ఇతర కూలీలకు సైతం సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగెల్లి నర్సయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ

నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రానున్న 2025 నూతన సంవత్సర వేడుకలను జిల్లావ్యాప్తంగా సంతోషాల నడుమ, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు పలు సూచనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా అర్ధరాత్రి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా బృందాలు ఏర్పాటు చేసి నిరంతరంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండటం జరుగుతుందని పేర్కొన్నారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఇతరులకు ఇబ్బందిని కలుగజేయకుండా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలను ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12 : 30 గంటల వరకు పూర్తి చేసుకోవాలని తెలిపారు. డిసెంబర్ 31న డీజేలకు, అధికంగా శబ్దం చేసే సౌండ్ సిస్టంలకు అనుమతులు లేవని పేర్కొన్నారు. యువత మద్యం మత్తులో వాహనాలు నడపరాదని, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, బైక్ రేసింగ్ లాంటి వాటికి పాల్పడరాదని సూచించారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, ఇబ్బంది పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనలను అతిక్రమించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

తాంసి : డిసెంబర్ 31ని యువకులు శాంతియుతంగా నిర్వహించుకోవాలని, తాంసి ఎస్సై రాధిక ప్రజలకు, యువకులకు సూచించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మద్యం తాగి రాత్రి సమయంలో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణంగా కావొద్దన్నారు. ప్రమాదం జరిగితే కుటుంబాలు చిన్న బిన్నం అవుతాయని తెలిపారు. రాత్రి సమయంలో డీజే సౌండ్ సిస్టంతో చుట్టూ పక్కల ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని, మద్యం తాగి వాహనాలు నడిపిన వారు పోలీసులకు పట్టుబడ్డ వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా శాంతి యుతంగా జరుపుకోవాలని అన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని ఝరిపూనగూడ గిరిజన బాలుర ఆశ్రమ వసతి గృహంలో మధ్యాహ్న భోజనాన్ని సోమవారం తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీఓ శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు వసతి గృహాలు, పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనాలు విద్యార్థులకు అందించాలని సూచించారు. లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనాలు అందించాలన్నారు. వారి వెంట ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

జిల్లా అధికారుల సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా అధికారుల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవాధ్యక్షులుగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్‌ను, అధ్యక్షులుగా జిల్లా పరిషత్ సీఈఓ గోవింద్‌ను, జిల్లా అధికారులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహ అధ్యక్షులుగా జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నంను, ఉపాధ్యక్షులుగా డీఆర్డీఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, భూమి కొలతలు సర్వేనెంబర్ రికార్డ్స్ జిల్లా అధికారి సుదర్శన్, జనరల్ సెక్రటరీగా డీఎస్ఓ కిరణ్ కుమార్, జాయింట్ సెక్రటరీలుగా డీపీఓ శ్రీనివాస్, పరిశ్రమలశాఖ డీఎం నరసింహారెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్‌లను, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి ట్రెజరర్‌గా అంబాజీ, పబ్లిసిటీ సెక్రటరీగా డీపీఆర్వో విష్ణువర్ధన్‌ను, ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

దరఖాస్తులు నేరుగా అందజేయొచ్చు

నవతెలంగాణ-నిర్మల్

ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తుదారుల వివరాలు ఆన్‌లైన్ అందుబాటులో లేనట్లైయితే నేరుగా అందజేయొచ్చునని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి ఫైజాన్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైనప్పటికీ సర్వేలో తమ పేర్లు లేనివారు, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాని ఎడల తెల్ల కాగితంపై దరఖాస్తు రాసి, ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసినప్పుడు ఇచ్చిన రశీదు జిరాక్స్ కాపీని దరఖాస్తునకు జత చేసి గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంపీడీఓ కార్యాలయాలలో, పట్టణ ప్రాంత ప్రజలు మున్సిపల్ కార్యాలయాలలో తమ దరఖాస్తులను అందజేయాలని అన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొరకై పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దిగంబర్



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దిగంబర్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దిగంబర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో కేరళలో ఏర్పడి ఇప్పటివరకు విద్యారంగ సమస్యలపైన అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐ అని తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకోసం, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పరమేశ్వర్, రాహుల్, కార్తీక్, సోమేష్, ప్రవీణ్, యోగేష్ నాయకులు పాల్గొన్నారు.

హక్కులు అదివాసులకే దక్కాలి : నైతం బాలు

నవతెలంగాణ-నార్నూర్



రాజ్యాంగం ప్రకారం ఆదివాసులకు దక్కాల్సిన హక్కులు ఆదివాసులకే దక్కాలని ఏజెన్సీ గ్రామాల్లో పేసా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి నైతం బాలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆదివాసీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఆదివాసీ సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుంటే మొదటి అడుగులోనే మనల్ని మన అభివృద్ధి పంథాని ఓర్వలేని కొంతమంది గిరిజనేతర నాయకులు చదువుకున్న మేధావులు గిరిజన గిరిజనేతర సిఆర్టీలు అసలైన ఆదివాసులకు మోసం చేసే ప్రయత్నంలో గుమిగుడి ఉన్నారన్నారు. అటు గిరిజనేతర లంబాడి సీఆర్టీ నాయకులు, మరికొంత మంది ఆదివాసీ సీఆర్టీలను మభ్యపెట్టి ధర్నా చేస్తే ఎవరికి లాభం ఎవరికి నష్టమో కూడా తెలియకుండా ధర్నాలకు మద్దతు పలుకుతున్నారని అన్నారు. వారి వెంట ఆదివాసీ నాయకులు సేడ్మకి రామారావ్, మండల ప్రధాన కార్యదర్శి ఆర్కా గోవింద్‌రావ్, సహాయ ప్రధాన కార్యదర్శి సెడ్మకి వినోద్, నాయకులు అర్క దేవ్‌రావ్ ఉన్నారు.

పేదలను అన్ని విధాలుగా ఆదుకుంటాం



నవతెలంగాణ-నార్నూర్

చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిరుపేద ఆదివాసీ కుటుంబాలకు హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ స్మారక గ్రంథాలయం తరపున దుప్పట్లను పంపిణీ చేశామని, ఆ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దుర్వ సంతోష్ అన్నారు. సోమవారం గాదిగూడ మండలంలోని మారేగాం గ్రామంలోని 15 మంది, శివనారా గ్రామంలో 15 మంది కొలాం గిరిజన కుటుంబాలకు దుప్పట్లు, అదే విధంగా గౌరీ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్-పెన్సిల్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్సాహాయ స్థితిలో ఉన్న కుటుంబాలకు ఆదుకోవడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ గిరిజనులకు చైతన్యం పరుస్తు, అండగా నిలుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ సంస్థ సభ్యులు నానిగౌడ్, మెస్రం విజయ్ ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నేరడిగొండ

గిరిజన లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఐటీడీఏ, సీఆర్టీ, కేజీబీవీ, సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న తాత్కాలిక ఉపాధ్యాయుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందించిన లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ ఉపాధ్యాయుల సమ్మె ప్రభావం గిరిజన ఆదివాసీ గ్రామాల్లో ఉందని, ఉపాధ్యాయుల సమ్మె కారణంగా విద్యావ్యవస్థ పూర్తిగా స్తంభించిందన్నారు. పాఠశాలలు మూతపడటం వల్ల విద్యార్థులు వాగు వంకలు పట్టుకొని తిరుగుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు ఇంటిలోనే ఉంటూ, వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందన్నారు. ప్రత్యేకించి పదో తరగతి విద్యార్థుల పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో వారు ఉపాధ్యాయుల మార్గదర్శనం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ నాయక్, మండలాధ్యక్షుడు రాథోడ్ సందీప్, ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి బానోత్ రవీందర్, లైవ్ ఉద్యోగ సంఘ అధ్యక్షుడు సుధాకర్ నాయక్, జిల్లా లైవ్ నాయకులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : అసైన్డ్ భూముల్లోని బండరాళ్లను తొలగించాలని భీంపూర్ మండలంలోని నిపాని గ్రామ రైతులు వాపోయారు. ఈ విషయమై సోమవారం ప్రజావాణికి వచ్చి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన 40 మంది రైతులకు గత 20 ఏండ్ల కిందట అప్పటి ప్రభుత్వం భూములను ఇచ్చిందన్నారు. అయితే వాటిల్లో పెద్దపెద్ద బండరాళ్లు ఉండి పంటల సాగుకు ఇబ్బందికరంగా ఉందని పేర్కొన్నారు. వాటిని తొలగించాలని గత ఆరేండ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న తమ గోడునెవరు పట్టించుకోవడం లేదన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఆ బండరాళ్లను తొలగించేలా చర్యలు తీసుకుని తమ భూములను సాగు చేసుకునేలా చూడాలని కోరారు.



పలు బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని బరంపూర్ గ్రామానికి చెందిన మాడూరి మల్లేష్ మాతృమూర్తి ఇటీవల గుండెపోటుతో మరణించగా సోమవారం ఎంపీ గోడం నగేష్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ వెంట జిల్లా నాయకులు కనపర్తి చంద్రకాంత్, తాంసి మాజీ జెడ్పీటీసీ రాజు, నారాయణ, బొండ్ల వెంకటస్వామి, వామన్ పటేల్, సదానందం, మాజీ సర్పంచ్ మహేందర్ యాదవ్, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భుజంగరావు, శ్రీనివాస్, కాశీరాం, అశోక్, రవి, కుంట శ్రీకాంత్, రామ్‌రెడ్డి, సురేందర్, నాగన్న ఉన్నారు.

తాంసి : మండలంలోని ఆయా గ్రామాల్లోని పలు బాధిత కుటుంబాలను సోమవారం ఎంపీ గోడం నగేష్ మండల నాయకులతో కలిసి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. తాంసి మండల కేంద్రానికి చెందిన కాడిగిరి అశన్న యాదవ్ కుమారుడు సంతోష్ ఇటీవల మరణించారు. గిరిగాం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ కన్వీనర్ తులసిరాం, జామిడి గ్రామానికి చెందిన హరీష్ రెడ్డి నానమ్మ చిన్నక్క, అదే గ్రామానికి చెందిన వామన్ మరణించిన విషయం తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబాలను పరామర్శించి, మృతి చెందిన బాధిత కుటుంబాలకు మనోధైర్యాన్నిచ్చారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ రాజు, నాయకులు అరుణ్ కుమార్, నారాయణ, సదానందం, చంద్రకాంత్, పరమేశ్వర్, నర్సారెడ్డి, మండలాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నిందితులను త్వరలోనే పట్టుకుంటాం : నిర్మల్ ఎస్పీ

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

ఆత్మహత్య చేసుకున్న వంశీకృష్ణ కుటుంబానికి అండగా ఉంటామని జిల్లా ఎస్పీ జానకీ షర్మిల హామీ ఇచ్చారు. నిర్మల్‌కు చెందిన వంశీకృష్ణ పార్టనర్ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నారని, వారిని అరెస్టు చేయాలని సోమవారం వంశీకృష్ణ కుటుంబీకులు ఎస్పీ జానకీ షర్మిలను కలిశారు. నిందితుల కోసం 2 ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి గాలిస్తున్నామన్నారు. త్వరలోనే వారిని పట్టుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు.

ఘనంగా మైసమ్మ ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని మోచిగల్లిలోని మైసమ్మ ఆలయ 12వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం నుంచి కాలనీలో బోనాలతో శోభయాత్ర చేపట్టారు. ఈ శోభయాత్రలో వార్డు కౌన్సిలర్ ఆకుల ప్రవీణ్ దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ నాయకురాలు దోని జ్యోతి, ఆలయ కమిటీ సభ్యులు విఠల్, సనాతన హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ ఖత్రి, శేషు, శివ, రాజేందర్, ప్రవేశ్, సంజయ్ కుమ్మవార్, లక్ష్మణ్, రేణుక, కృష్ణ, శివమాల, రాజశ్రీ పాల్గొన్నారు.